తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శనివారం
25 అక్టోబర్ 2025

పేజీలు : 08





## ఎన్ఐటి వరంగల్‌లో టెక్నోజియన్-2025 ప్రారంభం

- **ఆకట్టుకున్న పలు వినూత్న ప్రదర్శనలు**
- **ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ మాధవి లత**

వరంగల్ బ్యూరో, అక్టోబర్ 24 (జనం సాక్షి) : జాతీయ సాంకేతిక సంస్థ వరంగల్ (ఎన్ఐటి) వార్షిక సాంకేతిక మహోత్సవం టెక్నోజియన్-2025 ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ కార్యక్రమం అధికారిక టెక్నో జియాన్ 2025 వీడియోతో ప్రారంభమై, గత ఎడిషన్‌ల ముఖ్య ఘట్టాలు మరియు ఈ ఏడాది ప్రధాన కార్యక్రమాల అవలోకనం ప్రదర్శించబడింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైనది ప్రొఫెసర్ జి. మాధవి లతా, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థిని (సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి ఎం.టెక్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్) మరియు భారతీయ విజ్ఞాన సంస్థ (ఐ ఐ ఎస్ సి) బెంగళూరు లో గౌరవనీయ ప్రొఫెసర్.సాంకేతిక ప్రధాన కార్యదర్శి డా. యు. వెంకన్న తన ప్రసంగంలో టెక్నోజియన్ ఉద్దేశ్యాన్ని వివరించారు సృజనాత్మకత, సహకారం, సాంకేతిక ప్రతిభను పెంపొందించడం. ఆయన ప్రాజెక్ట్ ఎక్స్పో, ఉమెన్ ఇన్ టెక్ ఫోరం, మరియు జాతీయ స్థాయి బ్లేజ్ గేమింగ్ అండ్ కోడింగ్ మారథాన్ వంటి ముఖ్య కార్యక్రమాలను హైలైట్ చేశారు. డీన్ (స్టూడెంట్ వెల్ఫేర్) డా. కె. కిరణ్ కుమార్ ముఖ్య అతిథిని మిగతా 5లో..

# బిట్స్ స్కూల్ ఘటనపై వివిధ సంఘాల ఆందోళన

- **స్కూల్ అనుమతులు రద్దు చేయాలి**
- **ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని బిట్స్(బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్)లో జరిగిన ఘటనపై వివిధ సంఘాలు శుక్రవారం ఆందోళన చేపట్టాయి. బిట్స్ స్కూల్లో విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురిచేసిన స్థానిక పిఈటి మాస్టర్ ను పేరెంట్స్, బజరంగ్ దళ్ కార్యకర్తలు చితకబాదిన విషయం తెలిసిందే. కాగా విద్యార్థులను వేధింపులకు గురి చేస్తున్న పిఈటి, మరో టీచర్ తీరును నిరసిస్తూ బిట్స్ స్కూల్ ముందు వివిధ సంఘాలు వేరువేరుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకొని వదిలేశారు.

### టిఆర్పి నాయకుల ధర్నా

బిట్స్ స్కూల్ ముందు శుక్రవారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ(టిఆర్పి) నాయకులు ధర్నా చేశారు. బాలాజీ పాఠశాలలో ఆడపిల్లలపై జరుగుతున్న అకృత్యాలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలను మానసిక వేదనకు గురి చేస్తున్న ఉపాధ్యాయులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బిట్స్ స్కూల్ ను వెంటనే కలెక్టర్, డీఈఓ సందర్శించి స్కూల్ అనుమతులను వెంటనే రద్దు చేయాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ నాయకులు ప్రదీప్, చంద్రశేఖర్, శ్రీనివాస్ రాంబాబు పాల్గొన్నారు.

### టిడిపి నాయకుల ఆందోళన

బిట్స్ స్కూల్ ఘటనపై టిడిపీ నాయకులు ఆందోళన చేపట్టారు. స్టూడెంట్స్ కు రక్షణలేని బిట్స్ స్కూల్ లైసెన్సును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్పీ కే సాగర్, అందె భాస్కరాచారి, రాజ్ పురోహిత మిగతా 5లో..

## బాసర పాఠశాలలో కీచక ఉపాధ్యాయుడి తీరుపై

# తల్లిదండ్రుల ఆగ్రహం!

- **సంఘటన జరిగి వారమైన చర్యలేవి.?**



**నిర్మల్ బ్యూరో , అక్టోబర్ 24:(జనంసాక్షి) :** బాసర ప్రభుత్వ పాఠశాల గోడల మధ్య ఒక కీచక ఉపాధ్యాయుడి దుర్మార్గం బహిర్గతమైంది. విద్యార్థినిలపై అసభ్య ప్రవర్తనకు పాల్పడ్డ ఉపాధ్యాయుడు మూర్తాజ్ అలీ పేరు ప్రస్తుతం చదువుల తల్లి బాసరలో చర్చనీయాంశంగా మారింది. పిల్లలకు విద్య బోధించాల్సిన బాధ్యత ఉన్న చోట, నీచకృత్యాలకు పాల్పడటం ప్రజల మనసును కలిచివేసింది. తల్లిదండ్రులు ఆవేదనతో కన్నీళ్లు మింగుతున్నారు. "మన పిల్లలను భవిష్యత్తు కోసం పాఠశాలకు పంపుతాం... కానీ అక్కడే భయం వేస్తున్నారంటే ఇది ఏ రకమైన వ్యవస్థ?" అని తల్లిదండ్రులు ఆగ్రహంతో ప్రశ్నిస్తున్నారు. అయితే అధికారులు మాత్రం విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు. వారం రోజులుగా సంఘటన జరిగి ఉండగా, దీపావళి సెలవులంటూ ఆలస్యం చేయడం పట్ల ప్రజలు మండిపడుతున్నారు. "ఉపాధ్యాయుడి మేలుకోసమే విచారణ లాగించబడుతోంది" అని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలోనే ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న ఎంఈఓ మైసాజీ పరిధిలోనే ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం విద్యాశాఖ వైఫల్యానికి నిదర్శనం అని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవైపు "కక్షసాధింపు చర్య" అంటున్న మూర్తాజ్ అలీ, మరోవైపు "మా పిల్లల భవిష్యత్తు చీకట్లోకి వెళ్లకూడదు" అంటున్న తల్లిదండ్రులు ౹ ఈ రెండు మాటల మధ్య నిజం దాగి ఉంది. కానీ ఒక విషయం మాత్రం స్పష్టం%ా

**"కీచక ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉండటమే సిగ్గుచేటు!"**

ఇలాంటి నీచులపై కఠిన చర్యలు తీసుకోకపోతే, విద్యాసంస్థల గౌరవమే మట్టిపాలు అవుతుందని సామాజిక వర్గాలు హెచ్చరిస్తున్నాయి. విద్యార్థినిల భద్రతే మొదటి ప్రాధాన్యమని గుర్తు చేస్తూ, "ఇలాంటి మూర్తాజ్ అలీలకు ఉపాధ్యాయ హోదా సిగ్గు తెప్పించేది" అని పలువురు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ప్రజలకు మరింత చేరువలో యూనియన్ బ్యాంక్ సేవలు

- **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 24 (జనంసాక్షి,) :** ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ (ఎ.జి.ఎం.) రాధాకృష్ణ, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు, బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పొదుపు, బీమా, పెన్షన్, పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని తెలిపారు. శాఖ కార్యాలయం అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తద్వారా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు అండగా : సిఐటియు

- జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్ బి తాంద్ర ఆనందం



**బచ్చన్నపేట అక్టోబర్ 24 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోన అన్ని కార్మిక సంఘాలకు సిఐటియు సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటూ కార్మికుల న్యాయ హక్కుల కోసం పోరాటం చేస్తుందని బీసీ డబ్ల్యూ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జోగు ప్రకాష్.తాంద్ర ఆనందం అన్నారు.శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం బచ్చన్నపేట రెండవ మండల మహాసభ స్థానిక భావన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక రంగం జిల్లా కోశాధికారి అన్నెబోయిన రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి పాల్గొని వారు మాట్లాడుతూ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఇతర కార్మిక సంఘాల దశబ్దాల పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా ఆరోగ్య బీమా ఇంకా అనేక కార్మికుల రావలసిన హక్కుల కోసం బీసీ డబ్ల్యూ ఎఫ్ ఐ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్అనేక హక్కుల కోసం పోరాడుతుందని అటువంటి నిరంతరం కార్మికుల సమస్యలు ఏజండగా పనిచేసే బిసిడబ్ల్యుఎఫ్ సిఐటియుసంఘాన్ని కార్మికులు బలోపేతం చేయాలని అన్నారు. భవనిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 6000 పెన్షన్ ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను ఆదుకోవాలని లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఇవ్వాలి నాలుగు లేబర్ కోడులను వెనక్కి తీసుకోవాలని అన్నారు. అనంతరం బీసీ డబ్ల్యూ ఎఫ్ తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటి అనుబంధ సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది , బిసిడబ్ల్యుఎఫ్ తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా మానపల్లి బిక్షపతి. కార్యదర్శిగా తుడు మధు. ఉపాధ్యక్షులుగా బుర్రి సుధాకర్.సహాయ కార్యదర్శిగా బత్తుల చంద్రయ్య. కమిటీ సభ్యులుగా గుండా రవి. మానపల్లి భూమయ్య.చిలుక కిష్టయ్య. గంధ మల్ల స్వామి.రాల బండి కనపచారి.నూతన కమిటీని ఎన్ని కోవడం జరిగింది.

## రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని కాపాడండి



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 24 (జనంసాక్షి):** రిటైర్డ్ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని కాపాడండి అని, ముఖ్యమంత్రి ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు వెంటనే చెల్లించండి అని మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ని రేవా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి గుగులోత్ కిషన్ నాయక్, గౌరవాధ్యక్షులు సోమ గోవర్ధన్ కలిసి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 24 మార్చి నుండి ఇప్పటివరకు ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రయోజనాలు అందలేదని ,లీవ్ ఎన్ కాస్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యూటీ, మొదలగు ఎలాంటి ప్రయోజనాలు అందకపోవడంతో మానసికక్షోభకు గురి అవుతున్నామని అన్నారు. పిల్లల పెళ్లిలకు, చదువులకు, ఇల్లు కట్టుకున్న అప్పులు ,బ్యాంకు ఈఎంఐ లు చెల్లించలేక కొంత మంది తీవ్ర మనోవేదనతో అసువులు బాషారు ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఈ రిటైర్మెంట్ ప్రయోజనాలు అందక 27 మంది చనిపోయారు. ప్రభుత్వ నెలకు కనీసం 15,000 కోట్ల నుండి 20 వేల కోట్ల వరకు అప్పులు తీసుకొచ్చి. అభివృద్ధి పేరుగా ఖర్చు చేస్తున్నది. ఉద్యోగులు 35, 40 సంవత్సరాల ప్రభుత్వానికి సేవ చేస్తే మాకు ఇచ్చే బహుమతి ఆత్మహత్యలు, ఏ ప్రభుత్వం అయినా ఉద్యోగుల క్షేమాన్ని మర్చిపోతే ప్రభుత్వానికి భవిష్యత్తులో ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది. మా మనోవేదన అర్థం చేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ బకాయిలు ఇప్పించండి అని రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బకాయిల సాధన కమిటీ రేవా ఉద్యమ కార్యాచరణలో భాగంగా గురువారం పాలకపక్షం ప్రజా ప్రతినిధి అయినా మురళి నాయక్ ను కలిసి మాకు రావాల్సిన రిటైర్డ్ ఉద్యోగుల (బెనిఫిట్స్) ప్రయోజనాలు జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్, కమ్యూటేషన్, గ్రాట్యుటీ ,పిఆర్సి ఏరియర్స్ మొదలగు బకాయిలు ఇప్పించి, ఎవరిమీద ఆధారపడకుండా జీవించేలా మా ఆత్మగౌరాన్ని కాపాడండి అని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మటి రవీందర్, చంద్రమౌళి, యోగేశ్వర రావు, నాగయ్య, రామయ్య, యాదగిరి, ఉమాదేవి, పద్మావతి, నిరంజన్ రెడ్డి, ఇమామ్, విజయకుమార్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ ఏఎన్ఎంల ఏడు నెలల పెండింగ్

### వేతనాలు వెంటనే చెల్లించాలి

### ఐటీడీఏ ముందు ధర్నా



**ఏటూరునాగారం, అక్టోబర్ 24 (జనంసాక్షి):** గిరిజన ఆశ్రమ పాఠశాలలో, హాస్టల్లో, పిఎంహెచ్ లలో పనిచేస్తున్న హాస్టల్ అవుట్సోర్సింగ్ ఏఎన్ఎంల యొక్క ఏడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఓ రాజ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భ ంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ, గిరిజన హాస్టల్ లో పనిచేస్తున్న హాస్టల్ ఏఎన్ఎం లకు 7 నెలలుగా వేతనాలు రాక కుటుం బాలకు గడవని పరిస్థితి ఉందని అన్నారు. బతుకమ్మ దీపావళి పండుగలకు కూడా డబ్బు లు అందలేదని అన్నారు. జీతాల చెల్లింపుకు బడ్జెట్ వచ్చి రెండు నెలల అయిందని అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు జీతాలు చెల్లించడం లేదని అన్నా రు. ఈ విషయంపై గతంలో మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా జీతాలు త్వరగా వేసే విధంగా చూస్తానని చెప్పారు. కానీ ఇప్పటివరకు జీతాలు చెల్లించలేదని అన్నారు. అదేవిధంగా పండుగ సెలవుల, ఆదివారాలు కూడా అధికారులు జీతం కట్ చేస్తు న్నారని ఇది సరైంది కాదని వెంటనే పూర్తి జీతం చెల్లించాలని అన్నారు. హాస్టల్ ఏఎన్ఏం లకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని అన్నారు. మెడికల్ కిట్స్ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి దావుద్, గీతాంజలి, పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో గేదె మృతి

**నిర్మల్ టౌన్, అక్టోబర్ 24, (జనంసాక్షి) :**నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్ పేట్ శివారులో జరిగిన దుర్ఘటన పలువురిని కలచివేసింది. కలెక్టర్ కార్యాలయం వెళ్లే రహదారి పక్కన పంట పొలాల్లో గల ట్రాన్స్ ఫార్మర్ నుండి వేలాడుతున్న విద్యుత్ వైర్లు బంజరు భూమిలో మేతమేస్తున్న పాడి గేదెకు విద్యుత్ షాక్ తగిలింది. తీవ్రంగా దెబ్బతిన్న గేదె అక్కడికక్కడే మృతి చెందింది.ఈగేదే పట్టణానికి రైతు అడుముల్ల నారాయణకు చెందినది. సుమారు లక్ష రూపాయలు విలువ చేసే పాడిగేదే మృతి చెందడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక నష్టంలో కూరుకుంది. ప్రతిరోజూ ఉదయం,5లీ, ,సా,,5లీ,,పాలు ఇచ్చే గేదె మృతి చెందడంతో కుటుంబం పోషణ భారం అవుతుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటుచేసుకుందని ఆరోపించారు. బాధిత రైతుకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించాలని పలువురు కోరుతున్నారు.



## ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించిన జిసిడిఓ



**నెరడిగొండ అక్టోబర్ 24 (జనంసాక్షి):**పాఠశాలల్లో జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్-1పరీక్ష తీరును పరిశీలించిన జిసిడిఓ మెస్రం ఛాయా. శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2024ట25 విద్య సం.రపు (సమ్మేటివ్ అసెస్మెంట్ ) SA-1 పరీక్షలు తేది: 24.10.25 నుండి 31.10 .25 వరకు నిర్వహించ బడుతున్న సందర్భంగా మొదటి రోజు పరీక్షను మండలంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల లఖంపూర్ యందు నిర్వహిస్తున్న పరీక్షను జిసిడిఓ మెస్రం ఛాయ పరిశీలించారు. విద్యార్థులు అన్ని విషయ పరీక్షలకు సన్నద్ధమై ధైర్యంగా రాయాలని పేర్కొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు



**చెన్నారావుపేట, అక్టోబర్ 24(జనంసాక్షి):** వైద్య సిబ్బంది ప్రజలకు ఏళ్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులను వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిర్లక్ష్యం చేసినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, నర్సింగ్ ఆఫీసర్లు ఎస్తేర్ బేలుహ, హేమలత, సూపర్ వైజర్లు ప్రేమలత, కీర్య, ఫార్మసిస్ట్ లీలారాణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు సిరికొండ పరామర్శ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం గ్రామంలో ఇటీవలె మృతిచెందిన వారి కుటుంబాలను శుక్రవారం శాసన మండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూద నాచారి పరామర్శించారు. గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో ఇటీవల మరణించిన, వెంపటి శోభారాణి, రాజకనకయ్య, మార్పట్ల కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపి, ధైర్యం చెప్పారు. ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి వెంట పార్టీ నాయకులు, అభిమానులు ఉన్నారు.

# కోతుల బెడద నుండి ప్రజలను పంట పొలాలను రక్షించండి




- నేడు తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి దావుద్

**ఏటూరునాగారం,అక్టోబర్ 24(జనంసాక్షి):** మనిషి సమాజంలో నిర్భీతిగా తిరిగే హక్కు రాజ్యాంగం కల్పించింది అది ఈరోజు కోతుల వలన పూర్తిగా నశించి పోయింది. అంతేకాక పెరట్లో. పంట పొలాల్లో పండించే కూరగాయలతో పాటు పంట పొలాలను ధ్వంసం చేయడం కారణంగా రైతులు, పేదలు,చిన్న, మధ్యత రగతి ప్రజలు ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామలలో ప్రతి ఇల్లు, ప్రతి మనిషి ఈ సమస్యతో బాధపడుతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు అధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం లేదు. కాబట్టి కోతులతో బాధపడే వారంతా సమస్య పరిష్కరించేంత వరకు ఐక్య పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండి దావూద్ పిలుపునిచ్చారు. అందులో భాగంగానే బస్టాండ్ సెంటర్లో కరపత్రాలు పంచుతూ ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజల చేత 500 సంతకాల సేకరణ చేసి రేపు ఎమ్మార్వో కార్యాలయం ముందు జరుప తల పెట్టిన ధర్నాకు కోతులతో బాధపడుతున్న అనేక గ్రామాల ప్రజలు, రైతులు, చిరు వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాను జయప్రదం చేయాలని దావూద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి రవి, ఎండి యాకూబ్, బాలేశ్వర్, నాయిని కృష్ణ, జె రవితేజ, బోటా కృష్ణ, లాజర్, అనేక మంది ప్రజలు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచాలని కలెక్టర్ ఆదేశాలు

- సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచనలు

**మహబూబాబాద్, అక్టోబర్ 24 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలలో పిల్లల హాజరు శాతం పెంచుతూ, విద్య, ఆరోగ్యం, పోషణ, శానిటేషన్ అంశాలపై ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వెల్ఫేర్ అధికారిణి సబిత లతో కలిసి స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి సీడీపీవోలు, సూపర్వైజర్లు, టీచర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "జిల్లాలో మొత్తం 1,435 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ప్రతి కేంద్రంలో విద్య, పోషణ, ఆరోగ్యం, శానిటేషన్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. పిల్లలు మరియు సిబ్బంది హాజరు శాతం పర్యవేక్షణ పక్కాగా జరగాలి" అన్నారు. జిల్లాలోని సామ్ (188), మామ్ (840) పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కేంద్రాలలో పరిశుభ్రత పాటిస్తూ, పౌష్టికాహారం కోడిగుడ్లు, బాలామృతం, బియ్యం తదితర పదార్థాలు పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు క్రమం తప్పకుండా అందించాలన్నారు."ఉదయం 9, 10, 11 గంటలకు షెడ్యూల్ ప్రకారం ఆన్లైన్ హాజరు నమోదు చేయాలి. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పోషణ పథకాల ప్రకారం కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి" అని కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు బేసిక్ లెర్నింగ్



ఎడ్యుకేషన్ పట్ల టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తూ ప్రాక్టికల్ విధానంలో పిల్లల మేధస్సును వెలికితీయాలని సూచించారు. ఆరోగ్య విభాగం, స్త్రీ శిశు సంక్షేమ శాఖలు పరస్పర సమన్వయంతో పిల్లల ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని ఆయన పేర్కొన్నారు. హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్ అందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడి సీడీపీవోలు, సూపర్వైజర్లు ప్రతి కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి రిజిస్టర్లు పరిశీలించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో అధికారిణులు శిరీష, ఎల్లమ్మ, నీలోఫర్, కమల, లక్ష్మి, డాక్టర్ ప్రత్యూష, ఆస్పిరేషనల్ బ్లాక్ అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్రువ జూనియర్ కాలేజీ నందు

# టీ -సేఫ్ అప్ గురించి అవగాహన సదస్సు

**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 24(జనంసాక్షి):** మహిళల భద్రత , టీ -సేఫ్ అప్ గురించి వరంగల్ లోని ధ్రువ జూనియర్ కాలేజీ నందు షీ టీం వరంగల్ సీఐ సుజాత గారి అవగాహన సదస్సు.నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సీఐ కే. సుజాత గారు అన్నారు. వరంగల్ లోని ధ్రువ జూనియర్ కాలేజీ లో దాదాపు 200మంది విద్యార్థినిలతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ సీఐ కే.సుజాత గారు మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై, తెలియని ప్రదేశాలకు ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు లిటీ–సేఫ్లి ఆప్ ను ఉపయోగించుకోవాలని, లిటీ–సేఫ్లి ఆప్ పై అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్



ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, మాషీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ధ్రువ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆకుల. శ్రీనివాస్ మరియు ఆకుల సతీష్ ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కానిస్టేబుల్ రామ్ రెడ్డి, ఉమెన్ కానిస్టేబుల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 24 (జనంసాక్షి) :** ఐటిడిఏ ఏటూరు నాగారం ఆధ్వర్యంలో ఎంపీసీ. బైపీసీ. ఐఐటి. ఎంబిబిఎస్.లో ప్రవేశానికి అవసరమైన జేఈఈ. నీట్ ఎంపిక పరీక్ష సన్నద్ధతకై శిక్షణ స్టీమ్ 60 శిబిరాన్ని శుక్రవారం హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులను ఈ దిగువ విషయాలను అడిగి తెలుసుకున్నారు. టైం టేబుల్ నిర్వహణ, బోధన అభ్యసన నిర్వహణ కార్యక్రమము వివరాలు, పూర్తయిన సిలబస్ వివరాలు, స్టడీ మెటీరియల్,పరీక్షలు నిర్వహణ రిపోర్టు ప్రశ్నపత్రాల తయారీ, బాలుర, బాలికల వేరువేరు వసతిగృహముల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ ప్రేమ కళ ఆర్ సిఓడి ఎస్ వెంకన్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన వాహనాలో ప్రయాణం చేయకండి

- ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్



**ఆత్మకూరు, అక్టోబర్ 25 (జనంసాక్షి):** భద్రతా ప్రమాణాలు పాటించని కాలం చెల్లిన ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించటం ప్రమాదకరమని కర్నూలు పట్టణ శివారులోని చిన్నటేకూరులో జరిగిన ఘోర బస్సు ప్రమాదం మరోసారి రుజువు చేసిందని ప్రముఖ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ అన్నారు. ఈ ఘటనలు ప్రాణాలు కోల్పోయిన వారికి తన ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఇకనైనా ప్రజలు ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించటం మానుకోవాలని, ఎంతో అనుభవం, నిపుణులైన డ్రైవర్లు కల ఆర్టీసీ బస్సులలో ప్రయాణించటం క్షేమదాయకమని ఆయన అన్నారు. ఈ ఘటనలు తెలంగాణవాసులు కూడా ప్రాణాలు కోల్పోవడం శోచనీయమని ఇప్పటికైనా ప్రజలు భద్రతకు ప్రాముఖ్యత ఇచ్చి వారి ప్రయణ వాహనాలను ఎన్నుకోవాలని హితవుపలికారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన వరంగల్ ఆర్డిఓ



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 24 (జనంసాక్షి):** వరంగల్ ఆర్డి ఓగా పదవి బాధ్యతలు చేపట్టిన టి. సుమ వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ను. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆర్డిఓకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం వరంగల్ ఆర్ డిఓగా నియమితులైన సుమా గతంలో పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ ఆక్విజెషన్) గా సేవలు అందించారు.

## అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం



**ఏటూరునాగారం, అక్టోబర్ 24 (జనంసాక్షి):** పోలీస్ అమరవీ రుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏటూరునాగారం పోలీ స్ స్టేషన్లో పోలీసులు విద్యార్థు లకు ఓపెన్ హౌస్ నిర్వహిం చారు. ఏటూరు నాగారం లోని జూనియర్ కాలేజీ డిగ్రీ కళాశాల మరియు కస్తూర్బా కాలేజీ చెందిన విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా రిసెప్షన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్, లాకప్, కంప్యూటర్ రూమ్, స్టేషన్ రైటర్ రూమ్, డయల్ 100, విహెచ్ఎఫ్ సెట్స్ పనితీరు మరియు కమాండ్ కంట్రోల్ రూమ్స్ గురించి వివరించారు. అదేవిధంగా పోలీసుల విధులు, అధికారాలు మరియు పోలీస్ స్టేషన్ యొక్క పనితీరు తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు వివరణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎన్ రాజ్ కుమార్, బి నరేష్, కానిస్టేబుల్స్ హరీష్, మహిళ కానిస్టేబు ల్స్ కృష్ణవేణి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## రైతులు దళారులకు పత్తి అమ్మి మోసపోవద్దు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం సాయంత్రం మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పత్తి రైతు సూచనలను తెలిపే వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులకు పాలు సూచనలు చేశారు. రాష్ట్రమంతా ఈ నెల చివరి వారంలో పత్తి కొనుగోలు ప్రారంభమవుతున్న దృష్ట్యా పత్తి రైతులు పత్తిని అమ్ముకోవడానికి సెంటర్లకు వెళ్లే ముందుగానే కపాస్ కిసాన్ అప్లికేషన్ ను డౌన్లోడ్ చేసుకుని, స్లాట్ బుక్ చేసుకుంటే పత్తిని ఇష్టమైన మిల్లుకు విక్రయించడానికి సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఆధార్ లింక్ తోనే డబ్బులు రైతు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రైతులందరూ ముందుగానే ఆధార్ కార్డును కావలసిన బ్యాంకుకు లింకు చేసుకోవాలన్నారు. దళారుల వద్ద పత్తిని రైతులు ఎట్టి పరిస్థితిలో అమ్మకూడదని తెలిపారు. పత్తికి మద్దతు ధర 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఒక్క క్వింటాల్ కు ధర రూ.8110 నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సంవత్సరం సక్రమంగా పత్తి కొనుగోలు జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ మహమ్మద్ లా షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో నుంచి బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన దుండగులు

**పెద్దవంగర అక్టోబర్ 24 (జనంసాక్షి):** మహిళ మెడలో నుంచి రెండు తులాల బంగారు గొలుసు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన మహబూబాద్ జిల్లా పెద్దవంగరలో శుక్రవారం సాయంత్రం జరిగింది.. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వడ్డే కొత్తపెల్లి గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి ఇందిర, వెంకటేశ్వర్లు దంపతులిద్దరూ తమ సొంత టీవీఎస్ ఎక్సెల్ పై బంధువుల ఇంటికి వివాహానికి హాజరై తిరిగి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో మండల కేంద్రంలోని రామచంద్రు తండా సమీపంలోకి రాగానే వెనుక నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న గుర్తుతెలియని ఇద్దరు దుండగులు మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును అపహరించి తిరుమలగిరి వైపు వెళ్లారు.. దీని విలువ సుమారు రూ. 2.40 లక్షలు ఉంటుందని బాధితురాలు రోధిస్తు తెలిపింది.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాగంటి సునీతమ్మ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం

- **ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 24(జనంసాక్షి):** యూసిగూడ డివిజన్ వెంకటగిరి ఇన్చార్జ్ ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నాయకత్వాన మాగంటి సునీతమ్మ గెలుపు కోసం వారి బిడ్డలు మాగంటి అక్షర, దిశర లతోపాల్గొని ప్రతి గడపకు, ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించి తెలంగాణ జాతిపిత కెసిఆర్ నాయకత్వాన జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి దివంగత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతమ్మ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాటి కృష్ణయ్య, ఎండి వలీ బాబా, వేల్పురి సత్యనారాయణ, సాని కొమ్ము ఆదిరెడ్డి, చిట్టిమల్ల సమ్మయ్య, యలవర్తి శ్రీనివాసరావు, కవ్వంపల్లి బాబు, కొండూరి నరేష్, ఓదేలు, అంకుష్, ప్రకాష్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధే ఏకైక లక్ష్యం

**స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 24 (జనంసాక్షి) :** రానున్న రోజులలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చెందిన మొదటి 10 నియోజకవ ర్గాలలో ఒకటిగా నిలబెడుతానని,నియోజకవర్గ అభి వృద్దే తన ఏకైక లక్ష్యంఅని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తున్నాని తెలిపారు.తెలంగాణప్రభుత్వం రాష్ట్రం లోని 5566.15కిలోమీటర్ల ఆర్ అండ్ బి హ్యామ్ రోడ్ల అభివృద్ధికి 10వేల 547.38 కోట్లు మంజూరు చేసిందని, అందులో మొదటి విడతలోనే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గపరిధిలో 8 రోడ్లు 91.55 కిలోమీటర్లు 171.82 కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. నారాయణగి నుండి కొత్తకొండ వరకు 6.32 కోట్లు, మడికొండ నుండి నారాయణగిరి రోడ్ వరకు 17.93 కోట్లు,చిన్నపెండ్యాల నుండి తరిగొప్పులవరకు 46. 03 కోట్లు, చిన్నపెండ్యాల లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, నెల్లుట్ల నుండి నాంచారిమడూర్ వరకు 13.20కోట్లు, ఘనపూర్ నుండి వర్దన్నపేట వరకు 40.77 కోట్లతో నాలుగు లైన్ల రహదారి నిర్మాణం, ఘనపూర్ నుండి నమిలిగొండవరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు, రఘునా థపల్లి నుండి కంచనపల్లి వరకు 16.94కోట్లు, జఫర్ గడ్ నుండి సూరారం వరకు 13.60కోట్లు, జఫర్ గడ్ లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు,ఉప్పుగల్ నుండి తిమ్మం పేట వరకు 17.03 కోట్లు మొత్తం 91.55 కిలోమీటర్లు 171.82కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. నియోజకవర్గం లోని 7మండలాలలో 23పంచాయతీ రాజ్ హ్యామ్ రోడ్లు 141.11కి లోమీటర్లకు 140కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. వీటితో పాటు గిరిజన శాఖ నుండి నియోజకవర్గంలోని 13రోడ్లకు 20కోట్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. నియోజకవర్గం గత 15ఏళ్ళు చేతకాని దద్దమ్మల చేతిలో చాలా నష్టపోయిందని ఆరోపించారు. పసలేని, పనికిరాని వాళ్ళు చేసే విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా లేదని విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం తెలంగాణను నాశనం చేసిందని, ముందు వాళ్ల కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. కొండా సురేఖ సమస్య సమసిపోయిందని ఇప్పుడు దానిపై మాట్లాడడానికి ఏమి లేదని అన్నారు. 30ఏళ్ల నా రాజకీయ జీవితంలో ఏనాడూ రౌడీయిజం చేయ లేదని, భూ కబ్జాలకు చేయలేదని, అవినీతికి పాల్పడ లేదని, అభివృద్ధిలో నాతో పోటీ పడలేకనే నాపై విమర్శలు చేస్తారనిఆరోపించారు. వచ్చే 2ఏళ్లలో మంజూరు అయిన అభివృద్ధి పనులన్నింటిని పూర్తి చేసి ప్రజల ముందుకు తీసుకు వస్తానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతీగ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయా లని పిలుపునిచ్చారు. అడిగి నవెంటనే నిధులు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజక వర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**సీఐ సూర్య ప్రకాష్,ఎస్ఐ గిరిధర్ రెడ్డి**



**గూడూరు,అక్టోబర్24(జనంసాక్షి):** పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమంలో సీఐ సూర్యప్రకాష్,ఎస్సై గిరిధర్ రెడ్డి విద్యార్థులకు అవగా హన కల్పించారు.శుక్రవారం గూడూరు పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు విభాగం ప్రజల మధ్య, విద్యార్థుల మధ్య అవగాహన విశ్వాసాన్ని పెంపొందించడం కోసం,పోలీస్ స్టేషన్లో జరిగే విధుల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీసులు ప్రజల సురక్షిత జీవనానికి అంకితభావంతో పనిచేస్తారని,సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం మాత్రమే కాకుండా,ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించేలా, బాధ్యతతో ప్రవర్తించేలా ప్రేరణ ఇవ్వడం కూడా మా బాధ్యతని, ప్రస్తుతం యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలల్లో డ్రగ్స్ వ్యసనం, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం,ఇటువంటి అంశాల్లో మీరు జాగ్రత్తగా ఉండాలని. ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా సమాచారం అందించాలని,నేటి విద్యార్థులు,రేపటి బాధ్యత గల పౌరులని,మీరు సమాజం కోసం,దేశం కోసం మంచి పనులు చేయాలని,పోలీస్ ఓపెన్ హౌస్ వంటి కార్యక్రమాలు పోలీస్ ప్రజల మధ్య దూరాన్ని తగ్గించి, పరస్పర విశ్వాసాన్ని బలపరుస్తాయని తెలిపారు.

## ఆర్ఆర్టీ స్టాల్ ను ప్రారంభించిన నాగుర్ల



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 24 (జనంసాక్షి) :** శుక్రవారం గౌరీ శంకర్ కాంప్లెక్స్లో టీ స్టాల్ను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమి షన్ మాజీ చైర్మన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్ ,పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగరాజు,నాయకులు రాజేందర్ రెడ్డి, రమేష్, పరమేశ్వర్ , రాజేశ్వరరావు, ప్రవీణ్ పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని ఎంజెపి స్కూల్, మోడల్ స్కూల్ లను శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ.నాగరాజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగదులను, డైనింగ్ హాల్స్, టాయిలెట్స్, తరగతి గదులను జడ్జి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మంచి నాణ్యతమైన భోజనం అందించాలని, మంచి చదువు బోధించాలని స్కూల్ ప్రిన్సిపాల్ లకు సూచించారు. అలాగే విద్యార్థులతో మాట్లాడుతూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలన్నారు. లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటిని సాధించడంకోసం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం ఎస్ఐ ఆర్.అశోక్, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగులు డిజిటల్ ప్లాట్ పామ్ ను సద్వినియోగం చేసుకోవాలి

- **ఐటీడీఏ పిఓ చిత్రా మిశ్రా**

**ఏటూరునాగారం,అక్టోబర్ 24(జనంసాక్షి):** తెలం గాణ రాష్ట్ర పరిశ్రమలు ,వాణిజ్య శాఖ వారు ఏర్పాటు చేసిన డిజిటల్ ప్లాట్ ఫామ్ డీట్ తెలం గాణ గౌట్ ఇన్ వెబ్సైట్ ను గిరిజన నిరుద్యోగ యువ తీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వెబ్సైట్ నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించే పరిశ్రమలకు ఒక వారధిగా పనిచేస్తుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు పైన తెలిపిన వెబ్సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకున్నట్లయితే వారి యొక్క విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించ బడతాయని తెలిపారు. యువతీ యువకులు తమ విద్యార్హత యొక్క పత్రాలు జిరాక్స్లు తీసుకొని ఐటీడీఏ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకోగలరని పూర్తి వివరాలకు ఐటిడిఏ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# ఎన్ఐటి వరంగల్‌లో టెక్నోజియన్-2025 ప్రారంభం

హృదయపూర్వకంగా ఆహ్వానించి, విద్యార్థులు, అధ్యాపకుల కృషిని ప్రశంసించారు. 2001లో ప్రారంభమైన టెక్నోజియన్ ప్రస్తుతం దేశంలోని అగ్రగామి విద్యార్థి ఆధారిత సాంకేతిక ఉత్సవాల్లో ఒకటిగా ఎదిగింది. ఈ ఏడాది దాదాపు 7000 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల నుండి పాల్గొనడం దీని జాతీయ స్థాయి ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఎస్ఏసీ అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు తమ నాయకత్వానికి ప్రత్యేకంగా ప్రశంసలు అందుకున్నారు. డీన్ (ఫ్యాకల్టీ వెల్ఫేర్) ప్రొఫెసర్ పి. రాధా కృష్ణ టెక్నోజియన్ బృందం చూపిన నిబద్ధత, ప్రొఫెషనలిజాన్ని అభినందించారు.

ఎన్ఐటి వరంగల్ డైరెక్టర్, వ్యక్తిగతంగా హాజరుకాలేకపోయినప్పటికీ, వర్చువల్‌గా పాల్గొని విద్యార్థులు, అధ్యాపకులను అభినందించారు ు టెక్నోజియన్ ద్వారా సృజనాత్మకత, నాయకత్వం, నిజజీవిత ఇంజనీరింగ్ ప్రతిభను ప్రోత్సహిస్తున్నందుకు ప్రశంసలు తెలిపారు.

**చీనాభ నదిపై నదిపై వంతెన నిర్మాణం అద్భుతం**

ప్రపంచంలోనే ఎత్తైన చెనాబ్ రైల్వే వంతెనపై ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. మాధవి లతా నిపుణ ఉపన్యాసంటెక్నోజియన్-2025 ప్రారంభ కార్యక్రమాలలో భాగంగా, ముఖ్య అతిథి ప్రొఫెసర్ జి. మాధవి లతా, ఎన్ఐటి వరంగల్ పూర్వ విద్యార్థిని మరియు భారతీయ విజ్ఞాన సంస్థ బెంగళూరులో గౌరవనీయ ప్రొఫెసర్, అత్యంత ప్రేరణాత్మక నిపుణ ఉపన్యాసం ఇచ్చారు. ఆమె 17 సంవత్సరాల అనుభవాన్ని పంచుకుంటూ, ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన, చెనాబ్ నది వంతెన, రూపకల్పన, నిర్మాణ ప్రయాణం గురించి లోతైన అవగాహన అందించారు. 359 మీటర్ల ఎత్తులో చెనాబ్ నది పైన నిర్మాణం చేయడం, జమ్మూ-శ్రీనగర్ రైల్వే కలను సాకారం చేయడంలో అత్యంత క్లిష్టమైన దశగా నిలిచిందని ఆమె వివరించారు. వంతెన నిర్మాణంలో ఎదురైన సవాళ్లు ు ఎత్తు, కొండల ఉబుకు, కఠిన భూభాగం, విభిన్నమైన మరియు అసమాన రాతి నిర్మాణం, సన్నిహిత సంధులు, నదీ ప్రవాహం, తీవ్రమైన వాతావరణం, అధిక గాలివేగం, భూకంప ప్రభావం వంటి అంశాలను ఆమె విపులంగా వివరించారు. వంతెన రూపకల్పన నిరంతరంగా పరిణమించిందని, తవ్వకాల సమయంలో బయటపడిన భూభౌతిక పరిస్థితులకు అనుగుణంగా పియర్ పరిమాణాలు, ఫౌండేషన్ రకాలూ, నిర్మాణ అంశాలు సవరించబడ్డాయని ఆమె తెలిపారు. తన ప్రసంగంలో ప్రొఫెసర్ మాధవి లతా గారు ఇంజనీరింగ్ దృఢత, సృజనాత్మకత, మరియు సంక్లిష్ట సమస్యల పరిష్కారంలో సమన్వయ ప్రాముఖ్యతను వివరించారు. రూపకల్పన ఖచ్చితత్వం, స్థలస్థాయి నిర్ణయాలు, బృంద సమన్వయం ు ఈ మూడు అంశాల కలయికతోనే ఈ మహా ప్రాజెక్ట్ విజయవంతమైందని ఆమె పేర్కొన్నారు. ఈ ఉపన్యాసం విద్యార్థులు, అధ్యాపకులను గొప్పగా ప్రేరేపించింది ు సాంకేతిక ప్రతిభ, పట్టుదల, మరియు నిరంతర విద్య యొక్క విలువను మరింత బలపరిచింది. టెక్నోజియన్%-%2025లో ఈ ఉపన్యాసం ప్రధాన ఆకర్షణగా నిలిచి, ఎన్ఐటి వరంగల్ తన పూర్వ విద్యార్థుల విజయాలను స్మరించుకుంటూ అనుభవాత్మక అభ్యాసం, పరిశ్రమ-విద్యా భాగస్వామ్యం, మరియు భారత ఇంజనీరింగ్ ప్రతిభను వేడుక చేసుకునే వేదికగా నిలిచింది.

# బిట్స్ స్కూల్ ఘటనపై వివిధ సంఘాల ఆందోళన

గణేష్, వంశీ కృష్ణ, గంధం రాకేష్, మామిడి శ్రీకాంత్, మహమ్మద్ అబ్బు, గంట అనిల్, ఓర్స్ పవన్, దారంగుల నితీష్, ఓర్స్ అరుణ్, దారంగుల జస్వంత్, వల్లపు శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

**బిట్స్ స్కూల్ ముందు ఎస్ఎఫ్ఐ నిరసన**

బిట్స్ స్కూల్ ముందు ఎస్ఎఫ్ఐ నాయకులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు నందకిషోర్, వికాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళిత యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా రత్నం శైలేందర్



**పరకాల, అక్టోబర్ 24 (జనం సాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల పట్టణానికి చెందిన రత్నం శైలేందర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినట్లు అఖిల భారత దళిత యాక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిన్న రాము తెలియజేశారు. రత్నం శైలేందర్ గత 30 సంవత్సరాల నుండి వివిధ దళిత సంఘాలలో పనిచేస్తూ దళితులను సామాజికంగా చైతన్య పరిచారు. రత్నం శైలేందర్ గత కొంతకాలంగా వరంగల్ ఉమ్మడి జిల్లా ఆల్ ఇండియా దళిత యాక్షన్ కమిటీకి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఈయన చేస్తున్న పలు కార్యక్రమాలను దళితులకు చేస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా రత్నం శైలేందర్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు డాక్టర్ చిన్న రాముకి కృతజ్ఞతలు తెలియజేసారు.



# కిసాన్ కాపాస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● **ఏఈఓ జి.ప్రవళిక**

**ఆత్మకూరు, అక్టోబర్ 25 (జనం సాక్షి):** పెద్దాపూర్ ఏఈఓ జి. ప్రవళిక రైతు వేధిక వద్ద పత్తి రైతులకు కిసాన్ కాపాస్ యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పత్తి పంట సాగు చేసిన రైతులు అందరూ ప్లే స్టోర్ నుండి కిసాన్ కాపస్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలనీ తెలిపారు. యాప్‌లో మొబైల్ నెంబర్ తో లాగిన్ అవ్వాలని, రైతులు మొబైల్ నెంబర్ తప్పుగా ఉంటే ఏఈఓను సంప్రదించాలని తెలిపారు. పత్తి సాగు చేసిన రైతుల వివరాలు గ్రామ పంచాయతీ ల వద్ద అంటించామని, రైతులు ఏమైనా తప్పులు దొర్లిన ఏఈఓ కి తెలియచేయగలరని చెప్పారు. పత్తి సీసీఐ కి అమ్మడానికి ముందుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలనీ తెలిపారు. తద్వారా పత్తి రైతులు కేంద్ర ప్రభుత్వం సూచించిన మద్దతు ధరకు పత్తి అమ్ముకోవడానికి వీలుగా ఉంటుందని తెలిజేశారు.

# నాన్ బెయిలబుల్ కేసులో వ్యక్తి రిమాండ్

**కాళేశ్వరం , అక్టోబర్ 25 (జనం సాక్షి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా దూదేకులపల్లి గ్రామానికి చెందిన రాజయ్య అనే వ్యక్తి తనపై గల కేసుకు సంబంధించి కోర్టుకు సకాలంలో హాజరు కాకపోవడంతో కోర్టు తనకు నాన్ బెయిలబుల్ వారంటీ ఇవ్వడంతో శుక్రవారం కాళేశ్వరం పోలీసులు అట్టి వ్యక్తిని కోర్టునందు హాజరుపరచగా జిల్లా జడ్జ్ రిమాండ్ విధిస్తూ పరకాల సబ్ జైలుకు తరలించడం జరిగింది. ఎవరైనా తమపై గల కేసుకు సంబంధించి సకాలంలో కోర్టుకు హాజరు కాకపోతే వారిపై కోర్టు ఉత్తర్వులు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని కాళేశ్వరం ఎస్ ఐ తమాషా రెడ్డి తెలిపారు.

# విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎంఈవో



**నెక్కొండ, అక్టోబర్ 24 (జనం సాక్షి) :** నెక్కొండ మండలం కేంద్రంలోని నెక్కొండ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 9 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్, వక్తృత్వ, డ్రాయింగ్ విభాగంలో పోటీలు నెక్కొండ హైస్కూల్లో నిర్వహించడం జరిగినది. ఈ పోటీలలో జనరల్ నాలెడ్జ్ విభాగంలో ప్రథమ బహుమతి ఎం పి పి ఎస్ నెక్కొండ పాఠశాలకు చెందిన డి శ్రావణి,ప్రకృత్వ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంపీపీ ఎస్ నెక్కొండ పాఠశాలకు చెందిన ముహమ్మద్ సన మరియు ఈ.వెన్నెల,డ్రాయింగ్ విభాగంలో ప్రథమ, ద్వితీయ బహుమతులను ఎంపీపీ ఎస్ నెక్కొండ పాఠశాలకు చెందిన మహమ్మద్ సన, డి.సారిక లు గెలుచుకోవడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నెక్కొండల మండల విద్యాధికారి భూక్యా రవికుమార్ , కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎం. రంగారావు , కాంప్లెక్స్ సెక్రటరీ బి. జాన్ నాయక్, మెమంటో మరియు శిల్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. జాన్ నాయక్, మరియు ఏ ఏ పి సి చైర్మన్ బి వినోద, ఉపాధ్యాయులు బిక్షపతి, భారతి, మాలతి, కుమార్, బద్రు, రాజేందర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పోలీసు స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్



**కాళేశ్వరం, అక్టోబర్ 25 (జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ లో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వరంలో పోలీసులు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో కలిసి మత్తు పదార్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీసు స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కాళేశ్వరం ఎస్సై జీ.తమాషా రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థులకు పోలీస్ స్టేషన్లో నమోదయ్యే వివిధ రకాల కేసుల గురించి, రోజువారి విధుల గురించి వివరించారు. పోలీస్ స్టేషన్లో అమలు అయ్యే ఫంక్షన్ వర్టికల్స్, పిటిషన్ మేనేజ్మెంట్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్, డయల్ 100,డ్రగ్స్ నిర్మూలన,సైబర్ క్రైమ్,పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులు, సైబర్ మోసాల బారిన పడితే వెంటనే 1930, డయల్ 100కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. పోలీస్ శాఖ కార్యకలాపాలు, నేరాల నివారణ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలి



**మహదేవపూర్, అక్టోబర్ 24 (జనంసాక్షి) :** పలిమెల మండలంలోని పంకెన గ్రామ పంచాయతీలోని లబ్ధిదారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను పరిశీలించి లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల పనులను జాప్యం చేయకుండా వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ విజయలక్ష్మి. సబ్ కలెక్టర్ మాయాక్సింగ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అలాగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టని లబ్ధిదారులు వెంటనే నిర్మాణం పని ప్రారంభించాలని నిర్మాణం చేపట్టని ఇండ్లను రద్దు చేయబడుతుందని అధికారులు లబ్ధిదారులకు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందు లేంకలగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉన్నటువంటి పలు సమస్యలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటేశ్వర్లు. డి ఈ సాయిలు ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

# నగరి ప్రితమ్‌కు సన్మానం



**ఆత్మకూరు, అక్టోబర్ 25 (జనం సాక్షి):** మేడ్చల్ జిల్లా చెంగిచర్ల ప్రాంతానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం ఇటీవల నూతనంగా ఏఐసీసీ నేషనల్ ఎస్సీ విభాగం కోఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా శుక్రవారం టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ అర్షం అశోక్ తన బృందంతో కలిసి చెంగిచర్లలో ప్రీతమ్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్ డబ్బేట రమేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆరూరి సాంబయ్య,కాంగ్రెస్ నాయకులు అర్షం రాజేష్, మండల యూత్ నాయకులు అర్షం అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి



**పాలకుర్తి, అక్టోబర్ 24 (జనంసాక్షి) :** డ్రగ్స్, మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై దూలం పవన్ కుమార్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని తిర్మలగిరిలో పోలీస్ జాగృతి కళా బృందం అధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. ప్రస్తుత రోజుల్లో ప్రజలకు సైబర్ నేరాలు, మూడ నమ్మకాలు, మత్తు పదార్థాలపై ప్రజలు, యువత దూరంగా ఉండాలని సూచించారు. సైబడి నేరాలకు మోసపోవద్దని అన్నారు. బాల్య వివాహాలను నిర్మూలన కోసం అందరు కృషి చేయాలని అన్నారు. షీ టీం కోసం డయల్ 100 చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, విలియమ్. వెంకటేశ్వర్లు, రత్నయ్య. పూల్సింగ్. శ్రీనివాస్, నారాయణ, విక్రమ్, రాజు, చిరంజీవి తదితరులు ఉన్నారు.

# డిజిటల్ విద్యపై ఉపాధ్యాయులకు శిక్షణ

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 24 (జనం సాక్షి) :** విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం లో పరిపూర్ణులను చేసేందుకు పాఠశాల విద్యాశాఖ" ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అనే కొత్త పాఠ్యాంశానికి శ్రీకారం చుడుతుంది. ఇందులో భాగంగా 6 నుండి 9 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఇది ప్రవేశపెట్టనుంది. ఈ పాఠ్యాంశాలను సమర్థవంతంగా బోధించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో శుక్రవారం "ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ " అనే అంశంపై 6 నుండి 9వ తరగతిలో బోధించే స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు మరియు సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కరీమాబాదులో శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక డిజిటల్ బోధనా పద్ధతుల పట్ల అవగాహన పెంచుకొని పిల్లల్లో సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి పరచాలని అన్నారు. ప్రభుత్వం అందించిన డిజిటల్ పుస్తకాలపై పిల్లలకు షెడ్యూల్ ప్రకారం అభ్యాసాలను ప్రాక్టీస్ చేపించి అవగాహన కల్పించాలని అన్నారు. మానిటరింగ్ అధికారి సుజన్ తేజ మాట్లాడుతూ డిజైన్ థింకింగ్, డిజిటల్ సిటిజెన్ షిప్ వంటి అంశాలపై అవగాహన పెంచుకొని సాంకేతిక అంశాలను వినియోగించే సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో పిల్లలకు అవగాహన కల్పించాలని అదేవిధంగా ప్రతి ఉపాధ్యాయుడు మరియు విద్యార్థులు కానకాడమీ ఫిజిక్స్ వాలా సాధనాలలో రిజిస్టర్ చేసుకొని పిల్లలు స్వతహాగా ప్రాక్టీస్ చేసేలాగా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులందరూ ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ తప్పని సరిగా ఉపయోగించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ లుగా పూల శ్రీనివాస్, అనుపమశ్రీనివాస్ ,వెంకన్న వ్యవహరించారు.



## పోలీస్ స్టేషన్ ఆవరణలో ఓపెన్‌హౌస్



**శ్రీరాంపూర్ (జనం సాక్షి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం(పోలీస్ ఫ్లాగ్ డే)వారోత్సవాలలో భాగంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సిఐ వేణు చందర్ పోలీస్ సిబ్బందితో కలిసి ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఓపెన్ హౌస్‌లో భాగంగా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరును,స్టేషన్ లో పనిచేసే సిబ్బంది విధులు, బాధితులు ఫిర్యాదు ఇచ్చే విధానం,దానిపై విచారణ జరిగే పద్ధతిని వివరించారు. పోలీసులు వినియోగించే సాంకేతిక పరికరాలైన సీసీ కెమెరాల ప్రాధాన్యం,ఫింగర్ ప్రింట్ డివైస్,ట్రాఫిక్ ఎక్విప్‌మెంట్, డయల్ 100 విధానం గురించి వివరించి,కాల్ చేసిన వెంటనే పోలీసులు ఎలా స్పందిస్తారో తెలిపారు. అనంతరం ఆయుధాల వినియోగాన్ని ప్రదర్శించి, విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల త్యాగాలు,సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని సిఐ వేణు చందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్,పోలీస్ సిబ్బంది,పాఠశాల అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలి



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 24 (జనం సాక్షి) :** ఈ నెల 31లోపు సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల కోసం నడికుడ మండలంలోని అన్ని గ్రామాల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయం యందు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ తెలిపారు. బ్యాటరీమాన్యువల్ స్ప్రేయర్స్ 132, పవర్ స్ప్రేయర్స్ 27, రోటోవేటర్స్ 07,బ్రష్ కటర్స్02 పవర్ వీడర్లు 01, స్ట్రా బేలర్ 01,పవర్ టిల్లర్ 01, ట్రాక్టర్ పనిముట్లు కల్టివేటర్లు,ఎంబి ప్లవ్, డిస్క్ హారో.09, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్01, బండ్ ఫార్మర్01 పై పనిముట్లు సబ్సిడీలో అందుబాటులో కలవు . మండల వ్యవసాయ కార్యాలయం నందు రైతులు దరఖాస్తు ఫారం నింపి దానితోపాటు పట్టాదారు పాసు పుస్తకము జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, పాసు పోర్టు సైజ్ ఫోటో, మరియు బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, నుజత చేసి సమర్పించాలని తెలిపారు.

## ఎంఈఓ కార్యాలయం ప్రారంభించిన డి ఈ ఓ



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 24 (జనం సాక్షి) :** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని ఖిలా వరంగల్ మండల విద్యా వనరుల కేంద్రాన్ని (ఎం ఈ ఓ) శంభునిపేట హైస్కూల్లో ఆవరణలో జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు శుక్రవారం ప్రారంభించారు. ఎంఈఓ కార్యాలయం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ ప్రసాద్ స్థానిక శంభునిపేట హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు టి శారదాబాయి ఏ ఎం ఓ సుజన్ తేజ, సి ఆర్ పి లతోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఈఓ రంగయ్య నాయుడును సత్కరించారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం



**జైపూర్, అక్టోబర్ 24 (జనంసాక్షి) :** మంచిర్యాల జిల్లా జైపూర్ ఎస్టిపిపి పవర్ ప్లాంట్ లో డీజీఎం (ఐఈడి) గా విధులు నిర్వహిస్తున్న ఎం. ప్రభాకర్ రావు శుక్రవారం నాడు ఇల్లందు ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా పవర్ ప్లాంట్ ఉద్యోగులు అతనిని ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. వీడ్కోలు సందర్భంలో ప్రభాకర్ రావు మాట్లాడుతూ 'ఎస్టిపిపిలో ఇంతకాలం పనిచేయడం గర్వకారణం అన్నారు. ప్రతి సహోద్యోగి అందించిన సహకారం మరిచిపోలేనిది" అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎస్టిపిపి ఈడి సిహెచ్. చిరంజీవి , జిఎం ఎం. నరసింహా రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎస్టిపిపిలో దాదాపు 14 సంవత్సరాలపాటు పనిచేసి, ప్లాంటు నిర్మాణ దశ నుండి పూర్తయ్యే వరకు కీలకపాత్ర పోషించారని అన్నారు. ఉద్యోగులతో స్నేహపూర్వకంగా, అధికారులతో సహకార వాతావరణంలో వ్యవహరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏజీఎం (పిసిఎస్) చీఫ్ (ఓఅండ్ఎం) మదన్ మోహన్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ సిహెచ్. సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ సెక్రటరీ సంతోష్ కుమార్, ఏజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, డిజిఎం (సివిల్) ఆజాజుల్లా ఖాన్, డిజిఎం (1%శ800 వీఔ%) వేణుగోపాల్, డిజిఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తు దారుల ధృవీకరణ పత్రాల ప్రక్రియ వేగ వంతం చేయండి

**తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్**



**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** ధరఖాస్తు దారుల ధ్రువీకరణ పత్రాల ప్రక్రియను ఆలస్యం చేయకుండా వేగవంతంగా చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్ పట్టణ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కలెక్టర్ కార్యాలయ రికార్డులను పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ నుండి ధృవీకరణ పత్రాల జారీ వరకు జరుగుతున్న విధానాన్ని సమీక్షించారు. ప్రజలు సమయానుసారంగా సేవలు పొందేలా తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే కుల, ఆదాయ, నివాస తదితర ధృవీకరణ పత్రాల దరఖాస్తులను ఆలస్యం చేయకుండా ప్రాధాన్యతతో పరిష్కరించాలని, ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, నిజనిర్ధారణ అనంతరం ధృవపత్రాలను తక్షణమే జారీ చేయాలని ఆదేశించారు. అలాగే భూభారతి దరఖాస్తుల నిర్వహణలో ఖచ్చితత్వం పాటించాల్సిందిగా, ఇన్‌వర్డ్, అవుట్‌వర్డ్ రిజిస్టర్లను ప్రతిరోజూ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. కార్యాలయంలో సమయపాలన పాటిస్తూ, పారదర్శకతతో పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరిశీలనలో తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని పాత జంగేడు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎ టు జడ్ మెడికల్ షాపును శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యేకు షాపు నిర్వాహకులు పూల బొకే అందించి స్వాగతం పలికారు. షాపును ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. భూపాలపల్లి ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఔషధాలు, వైద్య అవసరాలన్నీ ఒకేచోట లభించే విధంగా ఎ టు జడ్ మెడికల్ షాపును ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని నిర్వాహకులకు ఎమ్మెల్యే సూచించారు.

## ప్రభుత్వ, సింగరేణి భూములను రక్షించాలి

**ఎంసిపిఐయూ డిమాండ్**



**బెల్లంపల్లి, అక్టోబర్ 24, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణం లోని ప్రభుత్వ, సింగరేణి భూములను రక్షించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కు ఎంసిపిఐయూ పార్టీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడాలని, అద్దె భవనాలలో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు నిర్మించాలని అన్నారు. బెల్లంపల్లి పట్టణంలో కబ్జారాయుళ్లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని, స్మశాన వాటికలు కూడా వదలడం లేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా కోరల నుండి ప్రభుత్వ స్థలాలు కాపాడాలని, కబ్జాకు గురైన స్థలాలలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని, కబ్జాలు చేస్తున్న వారిపై పిడి యాక్ట్ లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయూ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి తోగరి రాహుల్, మేకల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**సీఐ శ్రీనివాసరావు**



**బెల్లంపల్లి, అక్టోబర్ 24 (జనంసాక్షి) :** పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం అని బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఆయన పోలీస్ అమరవీరుల సంస్మరణలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు బెల్లంపల్లి వన్ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థులకు ఓపెన్ హౌస్, పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరుపై అవగాహన కల్పించారు. ప్రజలకు పోలీసుల సేవలు, ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యత, పోలీస్ చట్టాల గురించి వివరించారు. ఈకార్య క్రమంలో వన్ టౌన్ ఎస్సై జి రాకేష్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.